

3 లో..

## సీసీ కెమెరాల సాయంతో బంగారు పుస్తె గుర్తింపు

-బాధితురాలికి అందజేసిన ఎస్సై నరేష్

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 1-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# 'ఉపాధిహామీ'కి రాంరాం..



నల్గొండ, జూన్ 30 : గ్రామాల్లోని దుర్భర పరిస్థితుల నేపథ్యంలో వలస వెళుతున్న కూలీలకు సొంత ఊళ్లోనే ఉపాధిని అందించే దిశగా రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకంలో మార్పులు చోటుచేసుకున్నాయి.
అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఎన్ఆర్ఈజీఎస్ సేవలకు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గుడ్ బై పలుకుతూ ఆ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ జీ రామ్ జీ) పేరుతో బుధవారం ఈ పథకం అమల్లోకి వస్తోంది. జిల్లాలో 98,232 జాబ్ కార్డులు ఉండగా, 1,99,715 మంది కూలీలు ఉన్నారు. ఇందులో 1,02,151 మంది మహిళలు ఉన్నారు. యాక్టివ్ కూలీల 57,253 జాబ్ కార్డుల్లో 86,236 మంది పనిచేస్తున్నారు. మహిళలు 53,410 మంది ఉన్నారు. కూలీల్లో ఎస్సీలు 52,540మంది, ఎస్టీలు 15,317 మంది, ఇతరులు 1,31,858 మంది ఉన్నారు. ఉపాధిహామీ పథకంలో కూలీలకు కలిగిన ఇబ్బందులను తొలగించడంతో పాటు కొత్త పథకంలో అనేక మార్పులు, చేర్పులు తీసుకొచ్చారు. ఇప్పటివరకు ఉపాధిహామీ పథకానికి అవసరమైన నిధుల్లో కేంద్ర ప్రభుత్వం 75 నుంచి 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 నుంచి 25 వరకు నిధులు వెచ్చించేవి. వీబీజీ రామ్‌జీ పథకంలో కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం నిధులను సమకూర్చేలా మార్పులు చేశారు.



## ఉద్యమకారుల భూ పోరాటాన్ని విజయవంతం చేయాలి

- సూరారపు కృష్ణవేణి

నూతనకల్... జూన్ 30 (ప్రజా జ్యోతి): తెలంగాణ పునర్నిర్మాణం తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవితమ్మ తోనే సాధ్యం అని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, తుంగతుర్తి నియోజక వర్గం ఇంచార్జి సూరారపు కృష్ణవేణిఅన్నారు, తుంగ తుర్తి నియోజక వర్గం ముఖ్య నేతల సమావేశం అనంతరం బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని నియోజక వర్గంలో

మిగతా 3లో...



2 లో..

# శివాలయంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

- కిలోకు పైగా వెండి, ఆభరణాలు అపహరణ

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

2 లో..

-భవన నిర్మాణ కార్మిక సంఘం
జిల్లా కమిటీ సభ్యులు
కొమర రాజు



# యూరియా యాప్ ను తక్షణమే రద్దు చేయాలి

**-ఏఐకేఎంఎస్ డిమాండ్**




నూతనకల్.. జూన్ 30 (ప్రజా జ్యోతి): ఏఐకేఎంఎస్ డివిజన్ కమిటీ సభ్యులు ముప్పాని సుదర్శన్ రెడ్డినూతనకల్ తహసిల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వోకు అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ కె ఎం ఎస్ డివిజన్ కమిటీ సభ్యులు ముప్పాని సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది. ఈ సీజన్ లో వివిధ రకాల పంటలను ఉత్పత్తి తీయడానికి రైతాంగం పెద్ద ఎత్తున ముమ్మరంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీనిని ఆసరా చేసుకుని కొన్ని నకిలీ కంపెనీలు నకిలీ విత్తనాలను రైతాంగానికి అమ్ముతూ మోసం చేస్తున్నారు. నకిలీ విత్తనాలను అరికట్టే చర్యలకు పూనుకోవాలని గత సంవత్సరం యూరియా యాప్ ద్వారా ఇవ్వడంతో రైతాంగం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. తిరిగి అలాంటి సమస్యలు పురాతన కాకుండా ఉండాలంటే తక్షణమే యూరియా యాప్ ను రద్దు చేయాలి. ఖరీఫ్ సాగు కి విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని. ముందుగానే రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని. నకిలీ విత్తనాలను అరికట్టాలని. రైతులకు బ్యాంకు రుణాలు సకాలంలో అందజేయాలి. అన్ని రకాల సన్నాలకు బోనస్ ప్రకటించాలి. ఒకవైపు రైతే రాజు అని చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పడం తప్ప రైతాంగానికి కావలసిన సౌకర్యాలను మెరుగుపరచలేదు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని పై సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు దగ్గుల మల్లయ్య, జటంగి సతీష్, ముండ్ల మల్లయ్య, పిల్లి వీరయ్య, ఉమేష్, రామకృష్ణ, పిడమర్తి అంజయ్య, సామా నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో బ్యాండ్ కళాకారుడు మృతి

**- హాలియా పట్టణ కేంద్రంలో ఘటన**



హాలియా,జూన్30(ప్రజా జ్యోతి) : విద్యుత్ ఘాతంతో బ్యాండ్ మేళం కళాకారుడు మృతి చెందిన సంఘటన హాలియా పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనుముల గ్రామంలోని కె.వి కాలనీకి చెందిన తక్కెళ్ళపల్లి దుర్గయ్య సుమారు వయస్సు(40) సంవత్సరాలు గల వ్యక్తి సోమవారం రాత్రి ప్రాథమిక పాఠశాల వెనుక ఉన్న ఇంట్లో శుభకార్యానికి బ్యాండ్ మేళం వాయించేందుకు వెళ్లారు. శుభకార్యం జరుగుతుండగా సుమారు రాత్రి 9 గంటల సమయంలో దుర్గయ్య మూత్ర విసర్జన కోసం వెళ్లిన సమయంలో కరెంటు స్తంభం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఊహించని విషాద ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. నిత్యం కష్టపడుతూ బ్యాండ్ మేళం వృత్తిని నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకునే ఒక సాధారణ వ్యక్తి ఇలాంటి ఘోర ఉదంతంలో కన్నుమూయడం పట్ల స్థానికులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



నూతనకల్... జూన్ 30 (ప్రజా జ్యోతి):రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్షమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం రైతు వేదికలో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి దే యంగా పనిచేస్తుందని రైతు భరోసా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**-భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొమర రాజు**




హుజూర్ నగర్ జూన్ 30 (ప్రజా జ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొమర రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంపట్టణ తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తమరు పెంచపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించడం తక్షణమే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఎస్సి హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేసి, కార్మికులకు ఉపయోగపడే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. సహజ మరణ పరిహారాన్ని రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలనిఅదేవిధంగా సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ. 6000 పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లు, గృహ వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ ధర్నా అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి అంజయ్య కోశాధికారి కంచుపాటి రాంబాబు కమిటీ సభ్యులు పెద్దోజు సూర్యనారాయణ చారి షేక్ అక్బర్ వెంకటేశ్వర్లు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శివాలయంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**- కిలోకు పైగా వెండి, ఆభరణాలు అపహరణ**




హాలియా,జూన్30(ప్రజా జ్యోతి): మండలంలోని హాజారిగూడెం గ్రామంలోని శివాలయంలో అర్ధరాత్రి వేళ ఘోరం జరిగింది. ఆలయ ప్రశాంతతను భగ్నం చేస్తూ గుర్తు తెలియని దుండగులు తలుపులు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. గర్భగుడిలోని సుమారు ఒక తులం బంగారు పుస్తెలు అలాగే సుమారుగా 750 గ్రాముల వెండి ఆభరణాలను దొంగిలించుకుపోయారు. మంగళవారం ఉదయాన్నే దారుణాన్ని గమనించిన స్థానికులు ఆలయ నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తును ముమ్మరం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే నల్లగొండ నుంచి రంగంలోకి దిగిన ప్రత్యేక క్లూస్ టీం ఆలయాన్ని సందర్శించి నిందితులకు సంబంధించిన వేలిముద్రలు ఇతర కీలక ఆధారాలను సేకరించింది. దొంగతనం జరిగిన ప్రాంతానికి వచ్చి పోయే మార్గాలలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. గతంలో ఈ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ఆలయ దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్తుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలోనూ ముమ్మరంగా విచారణ సాగుతోంది. కేసును వీలైనంత త్వరగా ఛేదించి నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

# కొండమల్లేపల్లిలో ఘనంగా రైతు సేవా సహకార సంఘం వారోత్సవాలు




కొండమల్లేపల్లి,జూన్ 30,(ప్రజాజ్యోతి): కొండమల్లేపల్లి రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో 5వ పంచవర్ష సమృద్ధికి సహకార వారోత్సవాలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాక్స్ చైర్మన్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకార సంఘాలు ఎంతో కీలకమైనవని కొనియాడారు. రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు అత్యంత బలమైన వేదికలుగా నిలుస్తున్నాయి. రైతులకు అవసరమైన సేవలను, సకాలంలో రుణాలు అందించడంలో ఈ సంఘాలు ముందుంటున్నాయి. వ్యవసాయ రంగాన్ని ముందుకు నడిపించేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను సమర్థవంతంగా అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగానికి మరింత అండగా నిలిచేందుకు సహకార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో జానకిరామ్, సీఈఓ తిరుపతిరెడ్డి, సహకార సంఘం ప్రతినిధులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుంకిశాలలో ఘనంగా జల మహోత్సవం వేడుకలు



నాంపల్లి, జూన్, 30(ప్రజా జ్యోతి): మండలంలోని సుంకిశాలలో జలజీవన్ మిషన్ జల మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల స్వామికి జలార్పణ చేశారు. గ్రామీణులు ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని వాడుకోవాలని, నీటిని వృధా చేయరాదని అన్నారు. ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలకొండ దుర్గయ్య గ్రామ సర్పంచ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి పెద్దయ్య, దేవత్ పల్లి సర్పంచ్ ముదిగొండ ఏసు, వార్డు సభ్యులు రమ్య శేఖర్, కలకొండ గోవర్ధన్, పరశు రాములు, వెంకటయ్య, వెంకయ్య, మారయ్య, రేణుక, కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ ను పరమార్శించిన ఎంపీ రఘువీర్ రెడ్డి



హాలియా,జూన్30(ప్రజా జ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ ను నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సోమవారం రాత్రి ఆయన నివాసానికి వెళ్లి పరమర్శించారు. ఈనెల 19న హైదరాబాద్ నుంచి హాలియా కు వస్తున్న క్రమంలో ప్రమాదం సంబవించి నల్లగొండ లోని సికే ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎంపీ రఘువీర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాజా రమేష్ యాదవ్ కు ధైర్యం చెప్పిత్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరమార్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,పిల్లి ఆంజనేయులు,కౌన్సిలర్ బొంగరాల ఏసు రాజు,నాగరాజు యాదవ్,పాండు నాయక్,పొదిల కృష్ణ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు ప్రజా భరోసాతో విద్యార్థినులకు అవగాహన



చింతలపాలెం, జూన్ 30 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, షీ టీమ్స్ అంశాలపై పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ ఆదేశాల మేరకు చింతలపాలెం ఎస్ఐ పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు కళాబృందం విద్యార్థినులకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ లోలియా మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, గంజాయి వంటి మత్తు పదార్థాల నియంత్రణ, షీ టీమ్స్, నకిలీ విత్తనాల నివారణపై పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం పోలీసు కళాబృందం సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ ప్రసన్న, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, కానిస్టేబుల్ శంకర్, కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, కృష్ణ, నాగార్జున, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల సాయంతో బంగారు పుస్తె గుర్తింపు

**-బాధితురాలికి అందజేసిన ఎస్సై నరేష్**




హుజూర్ నగర్ జూన్ 30 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ పట్టణ పోలీసులు మరోసారి తమ సమయస్ఫూర్తిని చాటుకున్నారు. సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను వినియోగించి ఆటోలో పోగొట్టుకున్న బంగారు పుస్తెను గుర్తించి, బాధిత మహిళకు సురక్షితంగా అప్పగించారు. మంగళవారం వెంకటేశ్వర కాలనీకి చెందిన వైష్ణవి మధ్యాహ్నం సమయంలో మట్టపల్లి బైపాస్ రోడ్డులోని వీటీ టెంపుల్ వద్ద నుంచి లోకల్ ఆటోలో పాత బస్టాండ్‌కు వెళ్ళింది. అక్కడ దిగిన అనంతరం తన మెడలో ఉన్న బంగారు పుస్తె ఆటోలోనే జారిపోయిందని గుర్తించి. వెంటనే హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, ఆమె ప్రయాణించిన ఆటోను అత్యంత వేగంగా గుర్తించి ఆటోను తనిఖీ చేయగా, ఆటోలోనే బంగారు పుస్తె లభ్యమైంది. రికవరీ చేసిన బంగారు పుస్తెను పోలీసుల సమక్షంలో బాధితురాలు వైష్ణవికి అప్పగించారు. తన పోగొట్టుకున్న విలువైన ఆభరణాన్ని తక్కువ సమయంలోనే తిరిగి అందించిన హుజూర్‌నగర్ పోలీసుల సేవలను వైష్ణవి అభినందిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనతో హుజూర్ నగర్ పట్టణంలో సీసీ కెమెరాల నిఘా వ్యవస్థతో పాటు పోలీసుల వేగవంతమైన స్పందన మరోసారి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించింది.

# జూలై 3న కొండమల్లేపల్లిలో మహా రక్తదాన శిబిరం

**- రక్తం ఇవ్వండి ప్రాణాలను కాపాడండి**

**- మహా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి:సర్పంచ్ సేవ నాయక్**




కొండమల్లేపల్లి, జూన్ 30, (ప్రజాజ్యోతి): దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని జూలై 3న కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించనున్న మహా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎన్ ఎస్ యు ఐ నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ సహకారంతో దేవరకొండ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో రక్తదాతలు హాజరై ప్రాణదాతలుగా నిలవాలని గుర్రపు తండా సర్పంచ్, దేవరకొండ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ రామావత్ సేవా నాయక్ కోరారు. సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో రక్తదాన శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దానాల్లో అత్యున్నతమైనది రక్తదానమని, ఒక్కసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాపాయంలో ఉన్న వారికి ఈ రక్తదానం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. రక్తదానం చేయదలిచిన వారు 9666286396 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్రాంతి డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాళు ఆంజనేయులు, అశోక్, విద్యార్థి నాయకులు పసుపులేటి శివ, గుండాల రాజేష్ యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల భూ పోరాటాన్ని విజయవంతం చేయాలి

**- సూరారపు కృష్ణవేణి**



నూతనకల్... జూన్ 30 (ప్రజా జ్యోతి): తెలంగాణ పునర్నిర్మాణం తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవితమ్మ తోనే సాధ్యం అని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, తుంగతుర్తి నియోజక వర్గం ఇంచార్జి సూరారపు కృష్ణవేణిఅన్నారు, తుంగ తుర్తి నియోజక వర్గం ముఖ్య నేతల సమావేశం అనంతరం బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని నియోజక వర్గం లో అన్ని మండలాల్లో త్వరలో జెండా పండుగను నిర్వహిస్తామన్నారు.. గ్రామ గ్రామాన జెండా పండుగను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం కవితమ్మ పూరించిన పాంచ్ జన్యం శంఖా రావం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు.. జూలై 2న హైదరాబాద్ ఉప్పల్ భాగాయత్ లో జరిగే ఉద్యమకారుల భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని కోరారు.. కవితమ్మ ఆదేశాల మేరకు అన్ని చోట్లా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు, వ్యవసాయ సీజన్ ప్రారంభం అయినా ప్రభుత్వం రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు,విత్తనాలు, ఎరువులు సకాలం లో అందించి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నకరికంటి చిరంజీవి, పిట్టల మహేష్ తదితరులు పాల్గొన్నారు..


# గుమ్మడవెల్లి విద్యుత్ సమస్యపై ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం

**కొండమల్లేపల్లి, జూన్ 30(ప్రజాజ్యోతి):** గుమ్మడవెల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ గ్రామ ఉపసర్పంచ్ శ్రీను ఆధ్వర్యంలో గ్రామ ప్రతినిధులు మంగళవారం కొండమల్లేపల్లి విద్యుత్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ శ్రీను మాట్లాడుతూ గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఉపసర్పంచ్ శ్రీను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు,



గ్రామస్తులు పాల్గొని వినతిపత్రం సమర్పించారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో రైతు భరోసా నిధుల విడుదలను వీక్షించిన రైతులు




**ఆత్మకూర్ (ఎం), జూన్ 30 (ప్రజా జ్యోతి):** ఆత్మకూర్ (ఎం) మండలంలోని పల్లెర్ల రైతు వేదికలో మంగళవారం సాయంత్రం రైతు నేస్తం కార్యక్రమాన్ని దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించగా, దానిని ప్రత్యక్ష ప్రసారం ద్వారా పల్లెర్ల రైతు వేదికలో వీక్షించారు. ఈ సందర్భంగా రైతు భరోసా పథకం ద్వారా రైతులకు అందిస్తున్న ఆర్థిక సహాయం, వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులు వివరించారు. కార్యక్రమంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండా మంజుల నర్సింహా గౌడ్, పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు బి. రాజశేఖర్, ఏ. వేణు, సౌమ్య, ఉప సర్పంచ్ సారయ్య, వార్డు సభ్యులు, రైతులు రామలక్ష్మయ్య, మణికాంత్, కృష్ణ, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు. రైతు భరోసా నిధుల విడుదల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అభినందించారు.



## కుమ్మరుల ఐక్యతే లక్ష్యం దేవరకొండ నియోజకవర్గ

# కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశం ఘన విజయం

**కొండమల్లేపల్లి, జూన్ 30, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశం కొండమల్లేపల్లిలోని సాయి కృప ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటపల్లి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కుమ్మర వృత్తిదారులు, సంఘం నాయకులు, మహిళలు, యువజన ప్రతినిధులు హాజరయ్యారు. సంఘం బలోపేతం, వృత్తిదారుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏరుకొండ వెంకటేశం మాట్లాడుతూ కుమ్మర వృత్తి నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మర వృత్తిదారులకు ప్రత్యేక గుర్తింపు కల్పించడం, ఉపాధి అవకాశాలు పెంచడం, బ్యాంకు రుణాలు, మట్టి కుంటల పరిరక్షణ, ఆధునిక యంత్ర పరికరాలపై సబ్సిడీ, శిక్షణా కార్యక్రమాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కుమ్మర వృత్తికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ మాట్లాడుతూ కుమ్మర వృత్తిదారులంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి గ్రామంలో సంఘం విస్తరణకు



కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం బలోపేతానికి పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. రాబోయే రోజుల్లో కుమ్మర వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు అందించాలని నిర్ణయించారు. సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి సభ్యుడికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నాగపూరి నాగేష్, ఎగిరిశెట్టి వీరయ్య, నిమ్మలూరి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా నాయకులు ఆడాల గణేష్, ఎగిరిశెట్టి బాలరాజు, నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, సహ కన్వీనర్లు గంగాధర్, వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కామిశెట్టి శ్రీనివాస్, నిదానంపల్లి వెంకటస్వామి, కంచర్ల రాము, చిట్టిమల్ల ఆంజనేయులు, బత్తుల కృష్ణయ్య, ఆమంచి వెంకన్న, జిల్లా మహిళా కన్వీనర్ ఎగిరిశెట్టి అనిత, సాగర్ నియోజకవర్గ కన్వీనర్ ఏలిజాల వెంకన్న, మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ సిలువేరు సత్తయ్య, నల్గొండ నియోజకవర్గ కన్వీనర్ నిమ్మనగోటి శాంప్రసాద్, దేవరకొండ నియోజకవర్గ ప్రతినిధులు, కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము, గుడిపల్లి కన్వీనర్ గణపురం వెంకటేశ్వర్లు, దిండి మండలానికి చెందిన బొడ్డుపల్లి లక్ష్మయ్య, గ్రామ కమిటీ సభ్యులు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో కుమ్మర వృత్తిదారులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి విశిష్ట సేవలు అందించిన

# కొత్త మహాదేవరెడ్డికి ఘన వీడ్కోలు





**ఆత్మకూర్(ఎం), జూన్ 30 (ప్రజా జ్యోతి):** ఆత్మకూర్(ఎం) మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన కొత్త మహాదేవరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని ఆయనకు ఘన వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) బిక్షపతి హాజరై కొత్త మహాదేవరెడ్డి సేవలను కొనియాడారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వివిధ మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, గ్రామ యువకులు పాల్గొని పదవీ విరమణ పొందుతున్న కొత్త మహాదేవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో కొనసాగించాలి



**నార్కట్ పల్లి, జూన్ 30 ( ప్రజా జ్యోతి):** విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని మండలంలోని ఎల్లారెడ్డిగూడెం,నార్కట్ పల్లి ఏపీ లింగోటం, పాటు పలు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు,రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు మాట్లాడుతూ... మూడవసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని, ఈ నాలుగు లేబర్ కోట్లు కార్మికులకు ప్రమాదకరంగా ఉన్నావని వీటిని వెంటనే రద్దు చేయాలని అన్నారు. అంతే కాకుండా పల్లెల్లో పని దొరకని రోజుల్లో ఉపాధి హామీ పని ఉపయోగపడుతుందని, ఎంతో పోరాటం చేసి తెచ్చుకున్న చట్టాన్ని ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దుచేసి విజ్జి రాంచి చట్టాన్ని తీసుకురావాలని చూస్తుంది కాబట్టి ఈ చట్టాల్ని వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో రేపు మండల జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు వ్యవసాయ కూలీలు రైతాంగం పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, ఆమనగంటి ఐలయ్య, నన్నేసాబ్, దండు శంకరయ్య, శంకర, శ్రీను, బొల్లెద్దు సైదులు, రజిత, లక్ష్మమ్మ, లింగమ్మ,పిచ్చమ్మ, కార్మికులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# సీలింగ్ భూములు పట్టా చేయాలి



**నూతనకల్.. జూన్ 30 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన రైతులు జన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డికి చెందిన సర్వేనెంబర్ 52, 53, 54 గల భూములను పట్టా చెయ్యాలని మంగళవారం తహసిల్దార్ శ్రీనివాస్ రావుకు వినతి పత్రం అందజేశారు.. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగ రవి శంకర్ గంట బిక్షపతి గంట నాగయ్య గంట రామకృష్ణ పరశురాములు ఉమేష్ మేడి రాములు రామస్వామి వెంకన్న బిక్షం సాలయ్య తదితరులు ఉన్నారు..

# ప్రస్తుత విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం

**లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్**



**పెన్ పహాడ్ జూన్ 30 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ 2026 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైతున్నట్లు లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒకప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారు ఎలాంటి విద్యార్హత లేకున్నా పద్నాలుగు సంవత్సరాలు నిండిన వారందరూ పదవ తరగతి రాసుకునే అవకాశం కలదు పది పాసైన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు ఈ అవకాశం మళ్లీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని వారు చెప్పారు కేవలం ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకునే అవకాశం కలదు ఇంటర్లో కోర్సులు బైపిసి ఎంపీసీ సీఈసీ తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియాలో చదువుకునే అవకాశం కలదు అడ్మిషన్లకు సంప్రదించాల్సన చిరునామా లక్ష్య డిస్టెన్స్ అకాడమీ బ్రిలియంట్ స్కూల్ పక్కన నయా నగర్ కోదాడ సంప్రదించండి ఫోన్ నెంబర్లు 9542107771 ,7981528312 సంప్రదిచగలరు వారు కోరారు.

# శివాలయంలో దొంగల బీభత్సం

**- కిలోకు పైగా వెండి, ఆభరణాలు అపహరణ**



**హోలియా,జూన్30(ప్రజా జ్యోతి):** మండలంలోని హజారిగూడెం శివాలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలో చొరబడి తలుపులను పగులగొట్టి లోపలికి చొరబడి ఆలయంలోని పలు వస్తువులను అపహరించారు.గర్భగుడిలోని సుమారు ఒక తులం బంగారు పుస్తెలు అలాగే సుమారుగా 750 గ్రాముల వెండి ఆభరణాలను దొంగిలించుకుపోయారు. మంగళవారం ఉదయాన్నే దారుణాన్ని గమనించిన స్థానికులు ఆలయ నిర్వహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తును ముమ్మరం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే నల్లగొండ నుంచి రంగంలోకి దిగిన ప్రత్యేక క్లూస్ టీం ఆలయాన్ని సందర్శించి నిందితులకు సంబంధించిన వేలిముద్రలు ఇతర కీలక ఆధారాలను సేకరించారు. ఆలయ పరిసరాలతో పాటు హజారి గూడెం వచ్చి పోయే మార్గాలలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు పుటేజిలను పోలీసులు పరిశీలిస్తున్నారు.గతంలో ఈ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ఆలయ దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్తుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలోనూ ముమ్మరంగా విచారణ సాగుతోంది.కేసును వీలైనంత త్వరగా ఛేదించి నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్ తెలిపారు.

# కల్మలచెరువు స్త్రీనిధి అక్రమాలపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**- సమగ్ర విచారణ జరిగినా చర్యలు లేవు - మాజీ VOA అమరారపు సైదులు ఆరోపణ**



**గరిడేపల్లి,జూన్ 30(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామ సంఘబంధం--1 పరిధిలో స్త్రీనిధి లావాదేవీల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిగినప్పటికీ,బాధ్యుల పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ గ్రామ సంఘ సహాయకుడు (వివోఏ),అంతర్జాతీ య పారా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు ఆరోపించా రు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 2016లో గ్రామ సంఘ సహాయకు డిగా బాధ్యతలు స్వీకరించి సభ్యత్వ రుసుములు,వాటాధనా లు,పొదుపులు సేకరించడం ద్వారా గ్రామ సంఘ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసినట్లు తెలిపారు.2024 ఆగస్టు 29న రాజీనామా చేసే వరకు గ్రామ సంఘ ఖాతాల్లో ఎలాంటి సమస్యలు లేవన్నారు.అయితే అంతర్జాతీయ పారా వాలీబాల్ పోటీల కోసం నాలుగు నెలలు సెలవుపై వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం స్త్రీనిధి ఖాతాల్లో అవకతవకలు జరిగినట్లు గుర్తించినట్లు సైదులు పేర్కొన్నారు. **సైదులు వివరణ:**స్త్రీనిధి రీపేమెంట్లలో రాంగ్ అడ్జస్ట్మెంట్లు జరిగాయని,2022 నుంచి 2024 వరకు అధికారులు నిర్వహించిన తనిఖీలు సంఘ సభ్యులు,నాయకులతో మాట్లాడకుండా కార్యాలయ స్థాయిలోనే ముగించారని మాజీ వివోఏ అమరారపు సైదులు ఆరోపించారు.సంఘ సభ్యులు చెల్లించిన సుమారు రూ.2.85 లక్షల నిధులను సంబంధిత సంఘాలకు సమాచారం ఇవ్వకుండా తిరిగి పంపించారని, రూ.1.66 లక్షల లావాదేవీలపై ఇప్పటికీ స్పష్టత లేదని పేర్కొన్నారు.తాను సెలవులో ఉన్న సమయంలో జరిగిన పరిణామాలకు తనను బాధ్యుడిగా చేస్తూ ఒత్తిడి తెచ్చి పత్రాలపై సంతకాలు తీసుకున్నారని ఆరోపించారు. గ్రామ సంఘాల ప్రయోజనాల దృష్ట్యా వివోఏ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.కల్మలచెరువు గ్రామ సంఘబంధం--1 పరిధిలో స్త్రీనిధి లావాదేవీలపై స్వతంత్ర విచారణ నిర్వహించి,అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వెల్ఫేర్ బోర్డుస్కీంలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న**




**నార్కట్ పల్లి, జూన్ 30 ( ప్రజా జ్యోతి ):** సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నార్కట్ పల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు.భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం,శాశ్వత,పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది భవన నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు.అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ ధర్నా కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక మండల కార్యదర్శి బొల్లెదు సైదులు, ఆమనగంటి ఐలయ్య,మంద వెంకటేష్ సెంట్రింగ్ మేస్త్రి చెరుకు శ్రీకాంత్, మేడి రామలింగయ్య, ముత్యాలు,మహేశ్వరం వెంకన్న, రఘుపతి,వెంకన్న, లింగస్వామి,నరసింహ, లక్ష్మణ్, మర్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**



**హుజూర్ నగర్ జూన్ 30 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కోరారు.మంగళ వారం పట్టణం లోని 11వార్డ్ లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మౌలిక హక్కులను కల్పించిందని అన్నారు. వివక్ష రహిత, గౌరవప్రదమైన సమాజ నిర్మాణమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కత్తి సతీష్ కుమార్ ఏఎస్ఐ బలరాం రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి 11వ వార్డ్ కౌన్సిలర్ పులిచింతల వెంకట్ రెడ్డి 3వ వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్ర శేఖర్ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, అంతటి రాజా శేఖర్,వార్డ్ ఇంచార్జి బంటు గోపి కృష్ణ, 11వార్డ్ నాయకులు మేళ్లచెరువు ముక్కంటి, రెడిపంగు రాము, కస్తాల రవీందర్,కందుకూరి రాము, కస్తల పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు.